# ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల విద్యార్థుల ప్రపంచ ఎయిడ్స్ వ్యాధి నిర్మూలన దినోత్సవ ర్యాలీ







ఖమ్మంటౌన్,డిసెంబర్01(జనంసాక్షి)
ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ విద్యార్థులు ప్రపంచ ఎయిడ్స్ వ్యాధి నిర్మూలన దినోత్సవం సందర్భంగా కళాశాల నుంచి పెవిలియన్ గ్రౌండ్ వరకు ర్యాలీ నిర్వహించారు .ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డాక్టర్ జి. పద్మావతి గారు మాట్లాడుతూ ఎయిడ్స్ వ్యాధి పట్ల ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలన్నారు. ఎన్ఎస్ఎస్ యూనిట్ 1 ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ మార్థియానా మాట్లాడుతూ ఎయిడ్స్ వ్యాధి గురించి నిరక్షరాస్యులకు అవగాహన కల్పించాలని అన్నారు. ఎన్ ఎస్ ఎస్ యూనిట్ 2 ప్రోగ్రాం ఆఫీసర్ రామ కుమారస్వామి గారు మాట్లాడుతూ విద్యార్థులు ప్రతి ఒక్కరు వ్యాధి నిర్మూలనకు కృషి చేయాలన్నారు .ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ వెంకటేశ్వరరావు గారు, ఐక్యూఎ సి కోఆర్డినేటర్ శ్రీ రాకేష్ గారు అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు ఎన్ఎస్ఎస్ విద్యార్థులు ప్రపంచ ఎయిడ్స్ వ్యాధి నిర్మూలన దినోత్సవం సందర్భంగా కళాశాల నుంచి పెవిలియన్ గ్రౌండ్ వరకు ర్యాలీ నిర్వహించారు .ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డాక్టర్ జి. పద్మావతి మాట్లాడుతూ ఎయిడ్స్ వ్యాధి పట్ల ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలన్నారు. ఎన్ఎస్ఎస్ యూనిట్ 1 ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ మార్థియానా మాట్లాడుతూ ఎయిడ్స్ వ్యాధి గురించి నిరక్షరాస్యులకు అవగాహన కల్పించాలని అన్నారు. ఎన్ ఎస్ ఎస్ యూనిట్ 2 ప్రోగ్రాం ఆఫీసర్ రామ కుమారస్వామి మాట్లాడుతూ విద్యార్థులు ప్రతి ఒక్కరు వ్యాధి నిర్మూలనకు కృషి చేయాలన్నారు .ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ వెంకటేశ్వరరావ ఐక్యూఎ సి కోఆర్డినేటర్ రాకేష్ అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

# క్రాఫ్టింగ్ కోర్సుతో ఉపాధి అవకాశాలు

**ప్రభుత్వం మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి. పద్మావతి**



**ఖమ్మం జిల్లా ప్రతినిధి, నవంబర్24( నినాదం న్యూస్):** క్రాఫ్టింగ్ కోర్సుతో ఉపాధి అవకాశాలు ఉన్నాయని ప్రభుత్వం మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి. పద్మావతి అన్నారు. గురువారం ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ఖమ్మంలో డిపార్ట్మెంట్ ఆఫ్ ఎకనామిక్స్ ఇడి సెల్, డిపార్ట్మెంట్ ఆఫ్ పొలిటికల్ సైన్స్ ఆధ్వర్యంలో క్రాఫ్టింగ్ సర్టిఫికెట్ కోర్స్ వ్యాలిడిక్టరీ సెషన్ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జి పద్మావతి అధ్యక్షతన డిస్టిక్ ఇండస్ట్రియల్ ఆఫీసర్ అజయ్ కుమార్ ముఖ్యఅతిథిగా లాలా రిసోర్స్ పర్సన్గా విచ్చేశారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ మాట్లాడుతూ విద్యార్థులు క్రాఫ్టింగ్ కోర్సు నందు నేర్చుకున్న అంశాలను ఉపయోగించుకుని స్వయం ఉపాధిని కల్పించుకోవచ్చని అన్నారు. వేరొకరిపై ఆధార పడవద్దని తమ కాళ్ళపై తాము నిలబడాలని సూచించారు. డిస్ట్రిక్ట్ ఇండస్ట్రియల్ ఆఫీసర్ అజయ్ కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలను వినియోగించుకోవాలని, విద్యార్థినులు ఉపాధిని పెంపొందించుకోవాలని కోరారు. లాలా మాట్లాడుతూ విద్యార్థినులు రిపోర్టర్స్ గా ఉపాధిని పొంది రాణించవచ్చని అందుకొరకు కమిట్మెంట్తో పనిచేయాలని తెలిపారు.కళాశాలలో సర్టిఫికెట్ కోర్స్ నందు తయారుచేసిన గృహాలంకరణ వస్తువులతో ఎగ్జిబిషన్ నిర్వహించారు. కార్యక్రమంలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ సిహెచ్ వెంకటేశ్వర్లు, అర్థశాస్త్ర విభాగాధిపతి ఇందిరా, రిసోర్స్ పర్సన్ డాక్టర్ చరిత్ర అధ్యాపకులు విద్యా ప్రవీణ కృష్ణవేణి, రామారావు, పద్మావతి, కవిత తదితరులు పాల్గొన్నారు.

నినాదం
నిఖార్సైన జర్నలిజం
Ninadam Main - 25 Nov 2022 - Page 8


# డిగ్రీ విద్యార్థినుల విజ్ఞానయాత్ర

ఖమ్మం ఎడ్యుకేషన్, డిసెంబర్ 5 : నగరంలోని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల విద్యార్థినులు సోమవారం విజయ డెయిరీని సందర్శించారు. పాలను సేకరించడం, ప్రాసెసింగ్, క్వాలిటీ కంట్రోల్, ప్యాకెట్ తయారీ తదితర పలు అంశాలను క్షుణంగా తెలుసుకున్నారు. ఈ విజ్ఞాన యాత్రలో డాక్టర్ పద్మావతి, అధ్యాపకులు రాకేశ్, రామకుమారస్వామి, ప్రవీణ్, నరసింహారావు, కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.



పాలకేంద్రాన్ని సందర్శించిన విద్యార్థినులు

# కమ్యూనికేషన్ స్కిల్స్‌పై దృష్టిసారించాలి : పద్మావతి



ప్రజాపక్షం/ ఖమ్మం సిటీ : విద్యార్థినులు కమ్యూనికేషన్ స్కిల్స్‌పై దృష్టిసారించి తాము ఎంచుకున్న రంగాలలో తమదైన శైలిలో రాణించాలని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డా॥ జి. పద్మావతి తెలిపారు. మంగళవారం నగరంలోని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ఖమ్మంలో టిఎస్‌కెసి ఆధ్వర్యంలో హెచ్‌సిఎల్ టెక్‌బి వారు జాబ్‌ఫెయిర్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రిన్సిపాల్ పద్మావతి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. సాఫ్ట్‌వేర్ కంపెనీలో జాబ్ పొందాలంటే ప్రతి ఒక్కరూ కమ్యూనికేషన్ స్కిల్స్, అర్థమెటిక్ రీజనింగ్‌పై పట్టు సాధించాలన్నారు. ఆయా రంగాలపై దృష్టిసారించి అవకాశాలను అందిపుచ్చుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్‌సిఎల్ కంపెనీ కస్టర్ మేనేజర్ ఎ. రమేష్, టిఎస్‌కెసి కో ఆర్డినేటర్ కె. నర్సింహారావు, ఎఫ్‌టిఎం సిహెచ్ కవిత, ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల అధ్యాపక బృందం పోట్ల కృష్ణవేణి, విద్యార్థినులు పాల్గొన్నారు.



మహిళా డిగ్రీ కళాశాలకు

## 'స్వయం ప్రతిపత్తి'..!

ఖమ్మం విద్యావిభాగం, న్యూస్‌టుడే

ఖమ్మంలోని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలకు త్వరలోనే స్వయం ప్రతిపత్తి(అటానమస్) లభించే అవకాశం ఉంది. దీనికి సంబంధించిన అన్ని ఏర్పాట్లు దాదాపు పూర్తయ్యాయి. నూతన మార్గదర్శకాలు అందిన వెంటనే ప్రకటన వెలువడే అవకాశం ఉంది. ఉమ్మడి జిల్లాలో ఇప్పటివరకు ఖమ్మం ఎస్ఆర్‌బీజీఎన్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు మాత్రమే స్వయం ప్రతిపత్తి ఉంది. ఇప్పుడు రెండో కళాశాలగా మహిళా కళాశాలకు ఈ ఘనత దక్కనుంది. న్యాక్-ఏ గ్రేడ్ కలిగిన సత్తుపల్లి, పాల్వంచ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలకు కూడా స్వయం ప్రతిపత్తి వచ్చే అవకాశం ఉన్నట్లు సమాచారం.

### ఉమ్మడి జిల్లాలో ఏకైక..

మహిళలకు ఉన్నత విద్య అందించాలనే లక్ష్యంతో 1965లో పర్సా శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ప్రైవేటు రంగంలో కళాశాలను ఏర్పాటు చేశారు. 1976లో నాటి ముఖ్యమంత్రి జలగం వెంగళరావు హయాంలో ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలగా రూపు దాల్చింది. గుట్టలబజారులోని ఆంధ్రా బాలికల పాఠశాల ప్రాంగణం నుంచి గాంధీచౌక్‌లోని ఆర్అండ్‌బీకి చెందిన 4.50 ఎకరాల స్థలంలోకి మార్చి పక్కా భవనాలు నిర్మించారు. ఉమ్మడి జిల్లాలో ప్రభుత్వ ఆధ్వర్యంలోని ఏకైక మహిళా కళాశాలగా దీనికి ప్రత్యేక గుర్తింపు ఉంది. డిగ్రీ, పీజీ కలిపి మొత్తం 1000 మంది పేద విద్యార్థినులు ఇక్కడ చదువుకుంటున్నారు. భద్రాద్రి జిల్లాలోని చర్ల, భద్రాచలం, గుండాల లాంటి మారుమూల ప్రాంతాలకు చెందిన బాలికలు సైతం ఇక్కడకు వచ్చి ఉన్నత విద్యను అభ్యసిస్తున్నారు. ప్రత్యేక కోర్సులు, సౌకర్యాలు ఇటీవల ఓటరు అవగాహన సదస్సు సందర్భంగా కళాశాలను సందర్శించిన రాష్ట్ర ఎన్నికల అధికారి వికాస్‌రాజ్ కళాశాలలో విద్యార్థినులతో మాట్లాడి ప్రశంసించటం విశేషం.

**ఎన్నెన్నో ప్రత్యేకతలు**

- మహిళా డిగ్రీ కళాశాలలో తెలుగు, ఆంగ్ల మాధ్యమాల్లో సాధారణ, ప్రత్యేక కోర్సులున్నాయి.
- సువిశాల తరగతి గదులు, అధునాతన పరికరాలతో కూడిన ప్రయోగశాలలున్నాయి.
- ఆర్ట్స్, సైన్స్ విద్యార్థులకు వేర్వేరుగా అతిపెద్ద కంప్యూటర్ ల్యాబ్‌లు.
- ఉచిత విద్య, ఉచిత హాస్టల్ సౌకర్యం.
- ఎన్‌సీసీ, ఎన్ఎస్ఎస్ ద్వారా సామాజిక కార్యక్రమాల నిర్వహణ.
- అతిపెద్ద గ్రంథాలయం, డిజిటల్ స్మార్ట్‌బోర్డు ద్వారా ఆధునిక విద్యాబోధన ఇంకా మరెన్నో విశేషాలు సొంతం చేసుకుంది.

### మంజూరులో కొంత జాప్యం

2018 జులైలో ఈ కళాశాలకు న్యాక్-ఏ గ్రేడ్ లభించింది. ఆ ఏడాదిలోనే స్వయం ప్రతిపత్తి కోసం ప్రత్యేకంగా కమిటీ ఏర్పాటు చేశారు. కమిటీ ఏర్పాటు, ప్రతిపాదనల విషయంలో కొంత జాప్యం జరిగింది. ఈలోగా 2020లో కరోనా ఆంక్షల కారణంగా లాక్‌డౌన్ విధించిన విషయం తెలిసిందే. తాజాగా పర్యువల్ తనిఖీ పూర్తయిన వెంటనే, యూజీసీ కొత్త మార్గదర్శకాలను అనుసరించి స్వయం ప్రతిపత్తి ప్రకటించేందుకు అన్ని చర్యలు తీసుకున్నారు.

"మా కళాశాలకు స్వయం ప్రతిపత్తి వచ్చే అంశానికి సంబంధించి ప్రక్రియ పూర్తయ్యింది. మరో 15 రోజుల్లో ఉత్తర్వులు రానున్నాయి. కళాశాలలోని వసతులు, ఇతర సౌకర్యాలు, విద్యార్థినులకు అందుతున్న ఉత్తమ బోధన తదితర అన్ని అంశాలను పరిగణనలోకి తీసుకుని నిర్ణయం తీసుకోనున్నారు."

-డాక్టర్ జి.పద్మావతి, ప్రిన్సిపల్

## క్షేత్రస్థాయి పర్యటనతో విద్యార్థులకు ఎంతో మేలు: ప్రిన్సిపాల్ డాక్టర్ పద్మావతి

**ఖమ్మం జిల్లా ప్రతినిధి, డిసెంబర్15( నినాదం న్యూస్) :** క్షేత్రస్థాయి పర్యటనతో విద్యార్థులకు ఎంతో మేలు అని ఖమ్మం ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పద్మావతి అన్నారు. తెలంగాణా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మిషన్ భగీరథ పథకంలో రాష్ట్రంలోని ప్రతి ఇంటికి తాగునీరు అందించే బృహత్తర కార్యక్రమాన్ని పాఠ్యప్రణాళికలో భాగంగా అధ్యయనం చేస్తున్న ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ఖమ్మం బిఎస్సీ మూడవ సంవత్సరం విద్యార్థులు జిల్లా జీళ్ళచెరువులోని వాటర్ ట్రీట్మెంట్ ప్లాంట్ ను (డబ్ల్యుటిపి)సందర్శించారు. డబ్ల్యూటీపిలో ఏరేటర్, కెమికల్ ట్రీట్మెంట్ హౌస్, క్లారీఫ్లాక్యులేటర్, ఫిల్టర్ హౌస్, రా వాటర్ ఛానల్, స్లడ్జ్ ట్రీట్మెంట్ ట్యాంక్ లను వరుసగా సందర్శించి,




దశల వారీగా జరిగే నీటి శుద్ధి విధానాన్ని సూపర్వైజర్ శ్రీనివాస్ వివరించగా తెలుసుకున్నారు. ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల వృక్షశాస్త్ర శాఖ మరియు రసాయన శాస్త్ర శాఖలు సంయుక్తంగా నిర్వహించిన ఈ క్షేత్ర అధ్యయనం (ఫీల్డ్ స్టడీ) లో బిఎస్సి బిజెడ్సి, ఎంపీసీ విద్యార్థులు మరియు అధ్యాపకులు కృష్ణవేణి పోట్ల, రాకేశ్ శ్రీరామ లు, హేర్బేరియం కీపర్ దొడ్డా శ్రీకాంత్ లు ఉన్నారు.

నినాదం Telangana Regional - 16 Dec 2022 - Page 2

## నైపుణ్యతను ప్రదర్శించాలి : పద్మావతి

**ప్రజాపక్షం/ ఖమ్మం సిటీ :** విద్యార్థి దశలోనే తమలో ఉన్న నైపుణ్యతను ప్రదర్శించి తాము ఎంచుకున్న రంగాలలో రాణించాలని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డా।। జి. పద్మావతి తెలిపారు. గురువారం నగరంలోని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో ఎంటర్ప్రెన్యూషిప్ డెవలప్మెంట్ సెల్ ఆధ్వర్యంలో జరిగిన ఫుడ్ ఫెస్టివల్ కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు. విద్యార్థులు తాము చేసిన వివిధ రకాల పసందైన వంటకాలను తెచ్చి ప్రదర్శించడం ఎంతో అభినందనీయమన్నారు. ప్యాకింగ్ ధరను నిర్ణయించడం వంటి విషయాలలో తమ నైపుణ్యాన్ని ప్రదర్శించారన్నారు. ఈ కార్యక్రమంలో ఈడిసి కో ఆర్డినేటర్, అధ్యాపకులు, ఇందిర, విద్యాప్రవీణ, చరిత్ర, రాకేష్ రాంకుమార్, రఘునందన్, పద్మావతి, రామారావు, నాన్ టీచింగ్ స్టాప్ జానకి రాంప్రసాద్, సత్యనారాయణ పాల్గొన్నారు.

## వాటర్ ట్రీట్మెంట్ ప్లాంట్ సందర్శన

**దిశబ్యూరో, ఖమ్మం:** ఖమ్మం ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల బీఎస్సీ మూడో సంవత్సరం విద్యార్థులు జీళ్లచెరువులోని వాటర్ ట్రీట్మెంట్ ప్లాంట్ను (డబ్ల్యుటీపీ) సందర్శించారు. డబ్ల్యూటీపిలో ఏరేటర్, కెమికల్ ట్రీట్మెంట్ హౌస్, క్లారీఫ్లాక్యులేటర్, ఫిల్టర్ హౌస్, రావాటర్ ఛానల్, స్లడ్జ్ ట్రీట్మెంట్ ట్యాంక్లను వరుసగా సందర్శించారు. దశల వారీగా జరిగే నీటి శుద్ధి విధానాన్ని సూపర్వైజర్ శ్రీనివాస్ విద్యార్థినులకు వివరించారు. ఈక్షేత్ర అధ్యయనం(ఫీల్డ్ స్టడీ)లో బీఎస్సీ బీజెడ్సీ, ఎంపీసీ




విద్యార్థులు, అధ్యాపకులు కృష్ణవేణి పోట్ల, రాకేశ్ శ్రీరాములు, హెర్బేరియం కీపర్ దొడ్డా శ్రీకాంత్ పాల్గొన్నారు.

## సత్తా చాటిన మహిళా డిగ్రీ కళాశాల విద్యార్థిని ఇందుప్రియ



ఖమ్మంటౌన్,డిసెంబర్18(జనంసాక్షి)
తెలంగాణ అథ్లెటిక్స్ అసోసియేషన్ నేడు అనగా డిసెంబర్ 18న మహబూబాబాద్ లోని ఎన్టీఆర్ స్టేడియంలో నిర్వహించిన ఎనిమిదవ తెలంగాణ స్టేట్ క్రాస్ కంట్రీ ఛాంపియన్షిప్-2022 పోటీలలో జి- 20 గ్రూపులో ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో మొదటి సంవత్సరం బిఎస్సి బిజెడ్ విద్యార్థిని బాణోత్ ఇందూప్రియ ఎంపికైంది. 53 మంది పాల్గొన్న ఈ 6 కిలోమీటర్ల పరుగు పందెంలో ఇందుప్రియ నాలుగవ స్థానంలో నిలిచి జాతీయస్థాయికి ఎంపికైంది. 2023 జనవరి 8న అస్సాంలోని కాజిరంగా నేషనల్ పార్క్ లో జరగబోయే 57వ జాతీయ క్రాస్-కంట్రీ ఛాంపియన్షిప్ పోటీలలో తెలంగాణ నుండి పాల్గొనే ఆరుగురు మహిళల్లో తమ విద్యార్థిని నాలుగో స్థానంలో ఉండడం తమ కళాశాలకు ఎంతో గర్వకారణం అని ప్రిన్సిపల్ డాక్టర్ జి. పద్మావతి పేర్కొన్నారు. కళాశాల అధ్యాపక మరియు అధ్యాపకేతర బృందం ఇందూ ప్రియను అభినందించారు. జాతీయ స్థాయిలో తెలంగాణను గెలిపించాలని ఆకాంక్షించారు.

## ప్రభుత్వ మహిళా కళాశాల లో మాథమెటిక్స్ డే



ఖమ్మం అర్బన్.డిసెంబర్22(జనంసాక్షి)
ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డా.జి. పద్మావతి మాట్లాడుతూ గణితం వచ్చిన వాళ్ళకి ఏదైనా సులువుగా నేర్చుకోగలరు అని, ముఖ్య అథిధిగా నేలకొండపల్లి గణిత శాస్త్ర అధ్యాపకులు కే శ్రీనివాస్ మాట్లాడుతూ గణిత దినోత్సవం రోజు ప్రాముఖ్యతను, శ్రీనివాస రామానుజం చరిత్రను, గణితం ప్రాముఖ్యతను తెలిపారు. ఐ క్యు ఎ సి కోఆర్డినేటర్ రాకేష్ శ్రీరామ గణితం అనేది అన్ని సైన్సుబ్జెక్ట్ యొక్క భాష అని తెలిపారు. ఈ కార్యక్రమంలో గణిత శాస్త్ర అధ్యాపకులు కె. నరసింహారావు , వృక్షశాస్త్రం అధ్యాపకురాలు పి. క్రిష్ణవేణి, అధ్యాపక బృందం, విద్యార్థినిలు పాల్గొన్నారు.

## స్టడీ ప్రాజెక్టుపై గిరిజన తండాల్లో

# పర్యటించిన విద్యార్థులు




**ఖమ్మం జిల్లా ప్రతినిధి, డిసెంబర్23( నినాదం న్యూస్) :** ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల , ఖమ్మం విద్యార్థినులు ఖమ్మం చుట్టు ప్రక్కల ఉన్న గిరిజన తండాలను సందర్శించారు. గిరిజన ప్రాంతాల ఆరోగ్య, విద్యారం గాలపై కోవిడ్ - 19 మహమ్మారి ప్రభావం గురించి జిజ్ఞాస స్టడీ ప్రాజెక్ట్ నిమిత్తం చేస్తున్న అధ్యయనంలో భాగంగా కళాశాల విద్యార్థినులు ఖమ్మం చుట్టుపక్కల ఉన్న గిరిజన ప్రాంతాలను ఈరోజు సందర్శించారు. ఈ కార్యక్రమంలో రాజనీతి శాస్త్ర అధ్యాపకురాలు డా. అద్దేపల్లి చరిత్ర, విద్యార్థినులు చిన్మయి, దీపిక, పావని, శాంత, రాగిణి, సుమలత , రమ్య పాల్గొన్నారు.

నినాదం
నిఖార్సైన జర్నలిజం
Telangana Regional - 24 Dec 2022 - Page 5

## క్రాస్ కంట్రీ చాంపియన్ షిప్ పోటీల్లో జాతీయ స్థాయికి ఎంపికైన ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల విద్యార్థిని ఇందూ ప్రియ




ఖమ్మం సూర్య (మేజర్ న్యూస్)

తెలంగాణ అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆదివారం మహబూబాబాద్ లోని ఎన్టీఆర్ స్టేడియంలో నిర్వహించిన ఎనిమిదవ తెలంగాణ స్టేట్ క్రాస్ కంట్రీ ఛాంపియన్షిప్-2022 పోటీలలో జి- 20 గ్రూపులో ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో మొదటి సంవత్సరం బిఎస్సి బిజెడ్ విద్యార్థిని బానోత్ ఇందూప్రియ ఎంపికైంది. 53 మంది పాల్గొన్న ఈ 6 కిలోమీటర్ల పరుగు పందెంలో ఇందుప్రియ నాలుగవ స్థానంలో నిలిచి జాతీయస్థాయికి ఎంపికైంది. 2023 జనవరి 8న అస్సాంలోని కాజిరంగా నేషనల్ పార్క్ లో జరగబోయే 57వ జాతీయ క్రాస్-కంట్రీ ఛాంపియన్షిప్ పోటీలలో తెలంగాణ నుండి పాల్గొనే ఆరుగురు మహిళల్లో తమ విద్యార్థిని నాలుగో స్థానంలో ఉండటం తమ కళాశాలకు ఎంతో గర్వకారణం అని ప్రిన్సిపల్ డాక్టర్ జి. పద్మావతి పేర్కొన్నారు. కళాశాల అధ్యాపక అధ్యాపకేతర బృందం ఇందూ ప్రియను అభినందించారు. జాతీయ స్థాయిలో తెలంగాణను గెలిపించాలని ఆకాంక్షించారు.



## భౌతికశాస్త్రంలో ప్రవీణ్‌కు ఓయూ డాక్టరేట్



ప్రజాపక్షం/ ఖమ్మం సిటీ : నగరంలోని ఖమ్మం మహిళా డిగ్రీ కళాశాలలో భౌతిక శాస్త్ర అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా పని చేస్తున్న రామిశెట్టి ప్రవీణ్‌కు ఉస్మానియా విశ్వ విద్యాలయం నుంచి డాక్టరేట్ లభించింది. గ్రామీణ నేపథ్యం గల పాపకొల్లు గ్రామానికి చెందిన ప్రవీణ్ 2010 జూన్‌లో యూజిసి నెట్ అర్హతని, డిసెంబరులో జెఆర్ఎఫ్ అర్హతను సాధించి 2011లో డిగ్రీ కళాశాల అధ్యాపకునిగా ఏపిపిఎస్‌సి చే మొదటగా ఎస్ఆర్అండ్‌బిజిఎన్ఆర్ కళాశాలలో నియమింపబడ్డారు. 2013లో ఉస్మానియా విశ్వ విద్యాలయం నుంచి పిహెచ్‌డి అడ్మిషన్ పొంది బయో డిగ్రీ డబుల్ బై మెటాలిక్ నానో కంపోజిట్ల తయారీ, క్యారెక్టరిజేషన్‌లపై పరిశోధనను పూర్తి చేసి గత నెల డిసెంబరు 22న తన పిహెచ్‌డి వైవాని భౌతిక శాస్త్ర డిపార్టుమెంటులో సమర్పించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డా॥ జి. పద్మావతి, కళాశాల బృందం ప్రవీణ్‌ను అభినందించారు.